# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ

**పత్రికా ప్రకటన**

**ఏప్రిల్ 15, 2022**

## దండకారణ్యంలో దక్షిణ బస్తర్‌లో వైమానిక బాంబింగును తీవ్రంగా ఖండించండి,
## దానికి వ్యతిరేకంగా నిరసన తెలపండి!
## పోలీసులు, అర్ధసైనిక బలగాలు, సైన్యం కలిపి అమలు చేస్తున్న 'సమాధాన్' ప్రహార్ దాడిని ప్రతిఘటించండి!

దండకారణ్యంలో దక్షిణ బస్తర్ డివిజన్‌లో బొట్టెం, రాసాం, ఎర్రాం, మెట్టగూడెం, చాకిలేరు, మడపదూలోడ్, కన్నెమర్క, పొట్టెమంగుం, బొత్తాం గ్రామాలు, ఆ పరిసర అడవి లక్ష్యంగా ఏప్రిల్ 14-15 తేదీలలో సైనిక డ్రోన్‌ల ద్వారా జరిగిన భీషణ బాంబు దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ అత్యంత తీవ్రంగా ఖండిస్తున్నది. పోలీసు, అర్ధసైనిక బలగాలు, సైన్యం కలిపి అమలు చేస్తున్న 'సమాధాన్' ప్రహార్ దాడిలో భాగంగా జరిగిన ఈ తీవ్ర బాంబింగుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయమని కార్మికులు, రైతాంగం, శ్రామిక, మధ్య తరగతి ప్రజలకు, విద్యార్థులు, యువత, ప్రగతిశీల, ప్రజాస్వామిక మేధావులు, మానవ హక్కుల సంఘాలు, సామాజిక సంఘాలు, ప్రపంచవ్యాప్త మావోయిస్టు పార్టీలు, సంఘాలకు పిలుపునిస్తున్నది. ఈ గ్రామాలలో దాదాపు 50 బాంబులను విడిచిపెట్టారు. ఇంకా పూర్తి రిపోర్ట్ మాకు అందవలసి ఉన్నది. మా పీఎల్‌జీఏ బలగాలు అప్రమత్తంగా ఉండి బాంబింగు నుంచి తమ్ము తాము రక్షించుకున్నాయి. మా పార్టీ మధ్య భారత అటవీ ప్రాంతంలో జల్-జంగల్-జమీన్, ఆత్మ గౌరవం-అధికారం కోసం పోరాడుతున్న ప్రజలకు కేవలం మద్దతును అందించడమే కాకుండా వారికి నాయకత్వం వహిస్తున్నది.

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ ప్రభుత్వాల మార్గదర్శకత్వంలో ఉన్నత పోలీసు, ప్రభుత్వ అధికారులు 'చుట్టుముట్టు-అంతం చేయి' క్యాంపెయిన్‌ను చేపట్టి మా పార్టీని, పీఎల్‌జీఏను, ఆర్‌పీసీని, ప్రజలను నిర్మూలించాలని పథకం వేస్తున్నారు. గడచిన నెల రోజులుగా సన్నాహాలు జరుగుతున్నాయి. పామేడ్, చర్ల, బాసగూడెం, దోర్నపాల్‌లలో, జేగురుగొండ, సిలింగేర్ క్యాంపులలో మోహరించి ఉన్న బలగాలకు తోడుగా దాదాపు ఐదారు వేల అదనపు బలగాలను మోహరించారు. డీఐజీ, ఎస్‌టీఎఫ్ మొదలయిన పదవులలో వివిధ పోలీసు స్టేషన్‌లు, క్యాంపులలో సైన్యాన్ని కూడా గణనీయ సంఖ్యలో దించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఈ క్యాంపెయిన్ కోసం పెద్ద ఎత్తున మోహరించారు. పామేడ్, వింప మొదలయిన క్యాంపులకు వివిధ రకాల డ్రోన్‌లను తీసుకువచ్చారు. పదుల ట్రక్కులలో మందుగుండును తీసుకువచ్చారు. అత్యాధునిక హెలికాప్టర్, వైమానిక నుమా డ్రోన్, లైట్ వెయిట్ ఎయిర్‌క్రాఫ్ట్ మొదలయినవి పగలు, రాత్రీ ప్రజలు, పీఎల్‌జీఏ తలలపై సుడులు తిరుగుతున్నాయి.

అడవిపై ఆధారపడి జీవించే ఆదివాసులను ప్రభుత్వ సాయుధ బలగాలు అడవిలోకి వెళ్లనివ్వడం లేదు. వైమానిక బాంబింగు కారణంగా ఆదివాసుల ముఖ్యమైన ఆదాయ వనరయిన విప్ప పువ్వు ఏరుకోలేకపోతున్నారు. ఈ రకమైన మరణాంతక సైనిక దాడులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించవలసిందిగా మా పార్టీ మరోసారి దేశంలో ఉన్న యావత్తు ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ శక్తులకు పిలుపునిస్తున్నది. గడచిన ఐదు సంవత్సరాలలో సమాధాన్‌ను ప్రతిఘటించిన అనుభవాన్ని, ధైర్యాన్ని, సాహసాన్ని అంది పుచ్చుకుని ప్రభుత్వ సాయుధ బలగాలను దృఢంగా ప్రతిఘటించవలసిందిగా ఎస్‌జడ్‌సీ యావత్తు పార్టీ కేడర్‌లు, పీఎల్‌జీఏ బలగాలు, కమాండర్‌లు, విప్లవ ప్రజా కమిటీలు, ప్రజలకు పిలుపునిస్తున్నది.

**వికల్ప్**
**అధికార ప్రతినిధి**
**దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ**